COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 9.8.2016

# దళితులపై దాడి అప్రజాస్వామిక చర్య

తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం సవరపాలెం గ్రామంలో దళితులపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చడాన్ని సిపియం రాష్ట్ర కమిటీ ఖండిస్తోంది.

చనిపోయిన ఆవు చర్మాన్ని వలుస్తున్న దళితులపై గ్రామస్థులు దాడి చేసి ఎలీషా, వెంకటేశ్వరరావులను తీవ్రంగా గాయపర్చారు. ఇటీవల గుజరాత్‌లో జరిగిన తరహాలోనే మన రాష్ట్రంలో కూడా చనిపోయిన ఆవు చర్మాన్ని వలుస్తున్న దళితులపై దాడి చేయడం ఆందోళనకరం. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం క్రింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని సిపిఎం కోరుతోంది.

రాష్ట్ర కార్యదర్శి